గ్రావిటి వాల్, హైలెవల్ బ్రిడ్జి నిర్మించాలి: మేడిపల్లి సత్యం

కొడిమ్యాల (జూలై 29/23) (వాయిస్ టుడే) వారం రోజులుగా రాష్ట్రవ్యాప్తంగా, ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా భారీ వర్షాలు పడుతున్నాయని వర్షాల ధాటికి వేలాది ఎకరాల్లో వరి, మొక్కజొన్న, పత్తి పైర్లకు తీవ్ర నష్టం వాటిల్లిందని చొప్పదండి నియోజకవర్గంలో అనేక గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాని వారం రోజులుగా వర్షాలతో సమస్త ప్రజానీకం నానా ఇబ్బందులు పడుతుంటే ప్రజా ప్రతినిధులు కానీ, అధికార యంత్రాంగం మొద్దు నిద్రపోతుందని కొడిమ్యాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖర్ల సమావేశం లో మేడిపల్లి సత్యం తెలిపారు. ఈ సందర్భంగా మేడిపెల్లి సత్యం మాట్లాడుతూ వాగులు, వంకలు పొంగి గ్రామాల్లోకి వరద వచ్చిన అధికారులు పట్టించుకోవడం లేదని భారీ వర్షాలకు చొప్పదండి నియోజకవర్గం ప్రజలు నానా అగచాట్లు పడుతుంటే ఎమ్మెల్యే పట్టించుకోవడం లేదని వరద నష్టంపై అధికార యంత్రాంగం స్పందించాలని, వరద బాధితులకు నష్ట పరిహారం చెల్లించాలి దెబ్బతిన్న పంటలకు పంట నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు.

ప్రజలు ఇబ్బందులు పడుతుంటే ఎమ్మెల్యే గారు కనీసం పరామర్శించక పోవడం సిగ్గుచేటని అని వర్షప్రభావం వలన కొడిమ్యాల మండలంలో పలు గ్రామాలకు మండల కేంద్రానికి పూర్తిగా సత్సంబంధాలు తెగిపోయాయి. కొడిమ్యాల నుండి నాచుపల్లి, కొడిమ్యాల నుండి చింతలపల్లి, కొడిమ్యాల నుండి కొనాపూర్, సూరం పేట్, తీర్మాలాపూర్ గ్రామాలకు మధ్య ఉన్న బ్రిడ్జిలు పూర్తి స్థాయిలో ధ్వంసం జరిగి రాకపోకలు తీవ్ర అంతరాయం జరిగింది. అంతేకాకుండా మండల కేంద్రంలోని మైసమ్మ చెరువు మత్తడి దూకి చిలుకవాగు నుండి వరద నీరు ఇండ్లలోకి వచ్చి దాని వాళ్ళ చిలుక వాగు పరివాహక ఇండ్లలోకి ప్రజలు భయాందోళన గురైతున్నారు. ఇంత పకృతి విలయం జరిగిన స్థానిక ఎమ్మెల్యేకి మాత్రం టికెట్ మీద ఉన్న శ్రద్ధ ప్రజల కష్టాలమీద లేదని అధికారులు గాని ఇప్పటికి ఎలాంటి పునరావృత చర్యలు తిసుకోవడం లేదని విమర్శించారు. వెంటనే శాశ్వత పరిష్కార చర్యలు చేపట్టి బ్రిడ్జిల నిర్మాణం చెయ్యాలని, కొడిమ్యాల మండల కేంద్రంలో చిలుకవాగు రెండు వైపులా గ్రావిటి వాల్ నిర్మించి బస్టాండ్ సమీపంలోగల బ్రిడ్జిలను పునరుద్ధరించి హైలెవల్ బ్రిడ్జి లను నిర్మించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ అధ్యక్షులు చిలువేరీ నారాయణ గౌడ్, కేడిసిసిబి డైరెక్టర్ గుడి మల్లికార్జున్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ గడ్డం జీవన్ రెడ్డి, వార్డు సభ్యులు చిలువేరి ప్రసాద్, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఎంపీటీసీ జామల్పూరి రాజేశ్వరి, రాజేందర్, కిసాన్ సెల్ అధ్యక్షులు పాశపు కిషన్ రెడ్డి, ముమ్మాడి స్వామి, అంజాగౌడ్, దోమకొండ నర్సయ్య, రామిడి శేఖర్ రెడ్డి, పిడుగు లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి సురేందర్ రెడ్డి, కట్ల చిరంజీవి యూత్ కాంగ్రెస్ నాయకులు వెంకీ సోమ, నాగార్జున, నిఖిల్, వంశీ, ప్రణయ్, విశాల్, ఓహిత్, అస్లాం తదితరులు పాల్గొన్నారు.

పీర్ల పండగ ఉత్సవానికి హాజరైన వర్కటం జగన్నాథ్ రెడ్డి

మక్తల్, జులై 28 (వాయిస్ టుడే) మక్తల్ మున్సిపాలిటీ కేంద్రంలోని గార్లపల్లి గ్రామంలో శుక్రవారం జరిగిన పీర్ల పండుగ ఉత్సవాలకు విజేర్ ఫౌండేషన్ అధినేత బిఆర్ఎస్ నాయకులు వర్కటం జగన్నాథ్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పీర్ల చాబిలిలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగిందన్నారు. ముఖ్యంగా గుర్లపల్లి గ్రామంలో నీటి ఎద్దడి తీవ్రంగా ఉండేదని తన వంతు సహాయంగా నూతనంగా బోర్ పైప్ లైన్ వేయించి నీటి సమస్యను తీర్చడం జరిగిందన్నారు. ఎల్లవేళలా తమ సహాయ సహకారాలు గార్లపల్లి గ్రామానికి అందజేస్తానని గ్రామ ప్రజలకు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.ద

జనగామ రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా ఏడవెల్లి శ్రీనివాస్ రెడ్డి బాధ్యతల స్వీకరణ

రఘునాథపల్లి,జులై 27,(వాయిస్ టుడే) రఘునాథపల్లి నూతన సీఐ గా ఏడవెల్లి శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం పదవి బాధ్యతలు స్వీకరించారు అనంతరం ఆయన మాట్లాడుతూ... శాంతి భద్రతల పరిరక్షణ ద్వేయంగా పోలీసులు పని చేస్తున్నారని అన్నారు. డిజిటల్ యుగంలో సైబర్ నేరాల సంఖ్య గణనీయంగా పెరుగుతున్నాయని ఇందుకు గాను యువత అప్రమత్తంగా ఉండాలని అన్నారు. అలాంటి సమస్యలు ఎదురైతే పోలీసులకు సమాచారం ఇవ్వాలని కోరారు. ప్రజలతో స్నేహపూరిత సంబంధాలను కొనసాగిస్తూ ప్రజల భద్రత కోసం: పోలీసులు అహర్నిశలు పని చేస్తున్నారని ఆయన అన్నారు.

మేడిపల్లి మండల ప్రింట్ మీడియా కార్యాలయం ప్రారంభోత్సవం

మేడిపల్లి, జూలై 28 (వాయిస్ టుడే): పిర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన మేడిపల్లి మండల ప్రింట్ మీడియా ప్రెస్ క్లబ్ నూతన కార్యాలయ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పిర్జాదిగూడ మేయర్ జక్క వెంకట్ రెడ్డి, బోడుప్పల్ మేయర్ సామల బుచ్చిరెడ్డి, డిప్యూటీ మేయర్ కుర్ర శివ గౌడ్, బోడుప్పల్ డిప్యూటీ మేయర్ కొత్త లక్ష్మీ రవి గౌడ్, బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మనోరంజన్ రెడ్డి తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

గోదావరి ఉధృతి పెరిగింది

భద్రాచలం మొండికుంట మధ్య నిలిచిన రాకపోకలు

అశ్వాపురం, జులై 28: (వాయిస్ టుడే న్యూస్): భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండలంలోని రామచంద్రపురం గ్రామం వద్ద గోదావరి వరద నీరు పోటెత్తడంతో కడియాల బుడ్డి వాగు బురద నీరు రోడ్డు మీదకు చేరుకున్నాయి. దీనితో మొండికుంట, నెల్లిపాక బంజార, రామచంద్రపురం నుండి భద్రాచలం మధ్య రాకపోకలు నిలిచిపోయాయి.

మహిళల రక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం: మంత్రి కొప్పుల

మహిళలపై హింస నివారణకు కృషి
మహిళా హెల్ప్ లైన్ 181 పట్ల అవగాహన
మహిళను వేధిస్తే చట్టప్రకారం కఠిన చర్యలు

జగిత్యాల జిల్లా బ్యూరో (బ్యూరో 28,23)వాయిస్ టుడే:సఖి వన్ స్టాప్ సెంటర్ నూతన భవనాన్ని మంత్రి కొప్పుల ఈశ్వర్, ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జెడ్పీ చైర్ పర్సన్ దావ వసంత సురేష్, కలెక్టర్ యాస్మిన్ భాషా, ఎస్పీ భాస్కర్ ప్రారంభించినారు.

మహిళల రక్షణకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యం ఇస్తుందని జిల్లా కేంద్రంలో నూతన భవన ప్రారంభోత్స సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్త్రీ రక్షణకు అధిక ప్రాధాన్యం ఇస్తుందని,దీనికి సంబంధించి ప్రభుత్వం మహిళా హెల్ప్ లైన్ 181 ను ప్రారంభించామని అన్నారు. మహిళల అక్రమ రవాణాను నివారించడానికి అనేక చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గృహ హింసలు, భౌతికంగా, మానసికంగా క్రుంగిపోయి, నిరాశ, నిస్పృహలతో బతుకు భారంగా వెళ్ళదిస్తున్న మహిళల జీవితాలో కొత్త వెలుగులు నింపడానికి సఖి కేంద్రం పని చేస్తాయని, కుటుంబ సభ్యుల నిరాదరణకు గురైనవారు, కుటుంబ కలహాలతో విడిపోయినవారు, జైలు జీవితం గడిపి ఆధారం లేనివారికి, వ్యభిచార వృత్తి విడిచిన వారికీ, లైంగిక, వరకట్న వేదింపులకు గురైనవారికి, హెచ్ఐవి ఎయిడ్స్ వంటి వ్యాధుల వల నిరాదరణ పొందిన వారు, ఇలా వివిధ సామజిక సమస్యలతో సతమతమవుతున్న వారు మానసికంగా, శారీరికంగా బలపడడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నామని,వారికీ అవసరమైన చట్టపరమైన , న్యాయ సలహాలు అందిస్తామని, అవసరమైన న్యాయ సహాయం అందిస్తామని, వారిని స్వయం ఉపాధి వైపు శిక్షణ ఇచ్చి ఆర్థికంగా స్థిరపరుస్తామని, దీనికి ప్రజలు సహకరించాలని, మానసికంగా క్రుంగిపోయి, నిరాశ, నిస్పృహలతో ఉన్న స్త్రీల వివరాలు ఎవరికైనా తెలిస్తే స్వధార్ వారికీ సమాచారం అందించాలని తెలిపారు.మహిళల రక్షణ అభివృద్ధి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వానికి ప్రజలు సహకారమందించాలని మంత్రి కోరారు. వ్యవస్థ అనేది భయము భక్తీ ఉన్నపుడే బాగుంటుందని, పది మంది కలిసి పని చేస్తేనే సమాజం నిర్మాణం జరుగుతుందని, స్త్రీల రక్షణ కొరకు కూడా పది మంది కలిసి పని చేయాలని అన్నారు. మహిళలు వేదనతో సఖి కేంద్రానికి వస్తారని వారి సమస్యలకు వీలైనంతవరకు సత్వర పరిష్కారం అందించాలని, దానికోసం ఉన్నతాధికారులు ప్రజాప్రతినిధులు పోలీసు వారి సహకారం తీసుకోవాలని సూచించారు. గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ చంద్రశేఖర్ గౌడ్, డీసీఎంఎస్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి,అదనపు కలెక్టర్ బిఎస్లత ,కౌన్సిలర్ వొద్ది శ్రీలత, సంబంధిత అధికారులు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

భారీ వర్షాల దృశ్య కృష్ణా నది వరదనీటిని దృష్టిలో ఉంచుకొని అదికారులు అప్రమత్తంగా ఉండాలి

రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్

మక్తల్, జులై 28 (వాయిస్ టుడే): భారీ వర్షాల దృష్ట్యా భారీగా వదిలిన కృష్ణ నది వరద నీటిని దృష్టిలో ఉంచుకొని అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర ఎక్సైజ్ శాఖ మంత్రి వి శ్రీనివాస్ గౌడ్ అధికారులను ఆదేశించారు. నారాయణపేట జిల్లా మక్తల్ మండలం పసుపుల వద్ద మక్తల్ ఎమ్మెల్యే చిట్టెం రామ్మోహన్ రెడ్డితో కలిసి కృష్ణానది వరద దృశ్యన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ఎగువన ఆల్మట్టి, నారాయణపూర్ ప్రాజెక్టుల నుంచి భారీగా వరద నీటిని వదిలిన నేపథ్యంలో పసుపల, పంచదేవ్ పహాడ్, పరేవుల, అనుగొండ గ్రామాల ప్రజలు, మస్యా కారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. నారాయణపూర్ ప్రాజెక్టు నుంచి ప్రస్తుతం సుమారు 1.70 లక్షల క్యూసెక్కుల నీటిని దిగువనకు వదులుతున్నారనీ,

ఎగువ నుంచి వస్తున్న వరద పరిస్థితిపై కర్ణాటకలోని బీజాపూర్ కలెక్టర్ తో నారాయణపేట కలెక్టర్ నిరంతరం మాట్లాడుతూ సమాచారం సేకరించాలన్నారు. వరద ఉధృతి తగ్గేవరకు కర్ణాటక దత్త పీఠానికి బోట్ ప్రయాణం ఆపాలని అధికారులకు ఆదేశించారు. గతంలో పడవ మునిగి నలుగురు మృతి చెందిన ఘటన ఇప్పటికీ ఈ ప్రాంత వాసులను భయాందోళనకు గురి చేస్తున్నదనీ భవిష్యత్తులో పడవ ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు స్థానిక బోట్ నిర్వాహకులకు నాగార్జునసాగర్ లో శిక్షణ ఇప్పిస్తామన్నరు. కృష్ణానది వరద ఉధృతిపై అధికారులు 24 గంటలు అప్రమత్తంగా ఉండాలనీ కృష్ణ నది పరివాహక గ్రామాల వద్ద ప్రజలు ఎవరు నదిలోకి వెళ్లకుండా జాగ్రత్తలు తీసుకోవాలి అన్నారు. పసుపుల నుంచి దత్తపీఠం వెళ్లే భక్తులు తప్పనిసరిగా వరద ఉధృతి తగ్గేవరకు నదిలో ప్రయాణాన్ని వాయిదా వేసుకోవాలన్నారు. నారాయణపేట జిల్లా రెవెన్యూ, పోలీస్, అగ్నిమాపక, వైద్య, ఆరోగ్య శాఖ సిబ్బంది 24 గంటలు అప్రమత్తంగా ఉండాలన్నారు. నది తీర ప్రాంతం వద్ద ప్రజలు నదిలోకి వెళ్లకుండా నిరంతరం పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా వరదల పరిస్థితిని సమీక్షించేందుకు ముఖ్యమంత్రి కేసీఆర్ నిరంతరం సమీక్షిస్తున్నారనీ తెలిపారు. దేశంలోనే ప్రఖ్యాతిగాంచిన కురువపురం దత్తపీఠం దీవికి చేరుకునేందుకు త్వరలో పర్యాటకశాఖ ఆధ్వర్యంలో పెద్ద బోట్లను ఏర్పాటు చేస్తామన్నారు. పసుపుల నుంచి దత్తపీఠం వరకు బ్రిడ్జి నిర్మాణం చేపట్టి భక్తులు సులభంగా దత్త పీఠం దేవాలయం చేరుకునేందుకు కృషి చేస్తానని, టెంపుల్ టూరిజం అభివృద్ధిలో భాగంగా పసుపుల వద్ద,. 5 ఎకరాల్లో హరిత హోటల్ కన్వెన్షన్ సెంటర్, బోటింగ్ ఏర్పాటు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష, ఎస్పీ వెంకటేశ్వర్లు, డీఎస్పి సత్యనారాయణ తాసిల్దార్ తిరుపతయ్య, ఎంపీడీవో శ్రీధర్, స్థానిక సర్పంచ్ దత్తు, అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

ముప్పు ప్రాంతాలపై వెంటనే చర్యలు తీసుకోవాలి

నిరసనగా మున్సిపల్ కార్యాలయంలో వంట వార్పు కార్యక్రమం
కమిషనర్ కు వినతి పత్రం అందజేసిన కాలనీ ప్రెసిడెంట్ బింగి ఉపేందర్

పిర్జాదిగూడ, జూలై 28 (వాయిస్ టుడే):పిర్జాదిగూడ మున్సిపల్ కార్యాలయంలో ముంపు ప్రాంతాలలో ప్రజా ప్రతినిధులు అధికారులు చర్యలు తీసుకో వడంలో విఫలమయ్యారని స్థానిక కార్పొరేటర్ మరియు మేయర్ కాలనీ సమస్యలను పట్టించు కోవడం లేదని కాలనీవాసులు ఆందోళన చేపట్టారు. ఆందోళన భాగంగా శ్రీ సాయి నగర్ కాలనీ ఈస్ట్, సౌత్ కమలానగర్ ఈ రెండు కాలనీ అధ్యక్షులు బింగి ఉపేందర్ ఆధ్వర్యంలో కాలనీ లో సుమారు 150 మంది కాలనీ వాసుల తో కలిసి ర్యాలీ గా బయలు దేరి పిఎంసి మున్సిపల్ కార్యాల యం లో ఆందోళన తో పాటు ధర్నా చేపట్టారు.వీటితో పాటు మున్సిపల్ కార్యాలయం లో టెంట్ వేసి వంటావార్పు కార్యక్ర మానికి చేపట్టి కాలనీవాసులు అందరు కలిసి భోజనాలు చేసి వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వరద ముంపు ప్రాంతాలలో యుద్ధ ప్రాతిపదిక న చర్యలు తీసుకోవాలని ఎస్ ఎన్ డి పి పనులను త్వరితగతిన చేయాలని కాలనీవాసు లు కమిషనర్ వంశీకృష్ణకు కాలనీవాసుల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. దింతో కమిషనర్ వంశీ కృష్ణ మున్సిపల్ సిబ్బంది తో కలిసి శ్రీ సాయి నగర్ కాలనీ ఈస్ట్, సౌత్ కమలానగర్ కాలనీలలో పర్యటించారు. ఎస్ సురేందర్, సుమలత, సెక్రెటరీ జితేందర్, ఏ నవీన్ రెడ్డి, ట్రెజరర్ ప్రసాద్, మహిళా అధ్యక్షులు శ్రీలత బద్రు నాయక్, తదితరులు కాలనీవాసులు పాల్గొన్నారు.

పర్వతపురం డబల్ బెడ్రూంల బాధితులకు అండగా బీఎస్పీ పార్టీ

పిర్జాదిగూడ, జులై 28 (వాయిస్ టుడే): మేడిపల్లి మండలంలోని పీర్జాదిగుడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పర్వతపూర్ లో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ లను స్థానిక ప్రజలకు అసలైన లబ్ధిదారులకు కేటాయించ కుండా అధికారపార్టీ నేతల అనుచరులకు గుట్టు చప్పు డు కాకుండా కేటాయించడా న్ని వ్యతిరేకిస్తూమని బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షులు రవీందర్ నాయక్ అన్నారు. శుక్రవారం డబుల్ బెడ్ రూమ్ లలొ నివాసముంటు న్న అసలైన లబ్ధిదారులను కలిసి వారికి బీఎస్పీ పార్టీ ఎప్పుడు అండగా ఉంటుందని తెలిపారు. స్థానిక మహిళలతో మాట్లాడుతూ ఈ విష యాన్ని జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి నిజమైన లబ్ధిదా రులకు పట్టాలు వచ్చే విధం గా బీఎస్పీ పార్టీ కృషి చేస్తుందని వారికి తెలిపారు. ఎవరికి తెలియకుండా గుట్టు చప్పుడు కాకుండా స్థానిక ఎమ్మార్వో ఏకపక్షంగా స్థానికే తరులకు ఇళ్లు ఉన్న వారికే అలాట్ మెంట్ లెటర్‌లు ఇవ్వడమెంటని బీఎస్పీ నేతలు ప్రశ్నించారు. అధికార పార్టీ కార్పొరేటర్ల అనుచరులకు ఈ డబుల్ బెడ్ రూమ్ లను కేటాయిం చారని స్థానిక ప్రజలు చెపుతున్నారన్నారు. తహసిల్దార్ అలట్ చేసినా లబ్దిదారులు వేరే రాష్ట్రానికి చెందిన వారని వారంతా కార్పొరేటర్ల అనుచరులేనని స్థానిక మహిళలు ఆరోపిస్తున్నారు. ఈ విషయంపై కలెక్టర్, ఆర్డీవో స్పందించి స్థానిక ప్రజలకు ఇళ్లులేని పేద ప్రజలకు ఈ డబుల్ బెడ్ రూమ్ లను కేటాయించాలని బీఎస్పీ పార్టీ డిమాండ్ చేస్తోందని అన్నారు. కలెక్టర్ స్పందించి ఈ విషయంలో అసలైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని కోరారు. డబుల్ బెడ్ రూమ్ లను జిల్లా అధ్యక్షుల రవీందర్ నాయక్ తో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి ఇటికాల అంబేడ్కర్, కోశాధికారి కసుకుర్తి శ్రీహరి, స్థానిక ప్రజా సంఘాల నాయకులు రాము, అమర్, కార్తీక్‌లు పాల్గొన్నారు.

పునరావాస కేంద్రాన్ని సందర్శించిన వైస్ ఎంపీపీ కంచుగట్ల

అశ్వాపురం, జులై 28: (వాయిస్ టుడే): భద్రాది కొత్తగూడెం జిల్లా అశ్వాపురం మండల కేంద్రంలోని ఓం శక్తి ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన పునరావాస కేంద్రాన్ని శు క్రవారం ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు అదేశాల మేరకు వైస్ ఎంపీపీ కంచుగంట్ల వీరభద్రం సందర్శించారు. అనంతరం ఆయన అక్కడ చేపడుతున్న ఏర్పాట్ల ను పరిశీలించి పునరావాస కేంద్ర లో ఉన్న ప్రజలకు ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని అధికారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో చింతిర్యాల సర్పంచ్ కల్లూరి లక్ష్మణ్, వైద్యాధికారి మణికంఠా రెడ్డి, డాక్టర్ సంకీర్తన, అశ్వాపురం గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణ చైతన్య, బానోత్ సదర్ లాల్, నర్సులు, ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

అధిక వర్షాలతో మునిగిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలి

మక్తల్, జులై 28 (వాయిస్ టుడే): వారం రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు పత్తి మిరప కంది పంటలు నీటిలో మునిగిన పంటలకు నష్టపరిహారం చెల్లించాలని తెలుగుదేశం పార్టీ మొత్తం నియోజకవర్గం మధుసూదన్ రెడ్డి డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించే పంటలు ప్రాథమిక దశలోనే నష్టం జరిగిందని అన్నదాతలకు కంటిమీద కునుకు లేదని, అతివృష్టి వల్ల పంట పొలాలు చెరువులను తలపిస్తున్నాయని అన్నారు. అధికారులు పంట నష్ట నివారణ సర్వే వహించి ప్రభుత్వానికి నివేదిక అందించి నష్టపరిహారం ఇప్పించాలని కోరారు. అధిక వర్షాల వల్ల మట్టి మిద్దెలు కులి ప్రజలు ఉండటానికి ఇళ్లు లేక లాబో దిబో అంటున్నరని ఆవేదన వ్యక్తం చేశారు.

BMC కమిషనర్‌తో కలిసి డివిజన్ లో విస్తృతంగా పర్యటించిన కార్పొరేటర్ బింగి జంగయ్య యాదవ్

చెంగిచెర్ల, జులై 28 (వాయిస్ టుడే): బోడుప్పల్ నగరపాలక సంస్థ యందలి డివిజన్ పరిధిలోని క్రాంతికాలనీ, చెంగిచెర్ల లొ గల యాదయ్య నగర్ కలని, బుద్ధ విహార ,అక్షయ ఎన్ క్లవ్ , జయ శ్రీ కలని మరియు కమలా నగర్ కలని లో బోడుప్పల్ నగర పాలక సంస్థ కమిషనర్ గారితో కలిసి పర్యటించి అకాల వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లు, చెరువులను తలపిస్తున్న కాలనీలను పరిశీలించి, వరద నీరు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవడం జరిగింది. కమిషనర్ మరియు కార్పొరేటర్ ను ప్రజలు ఈ సమస్యకు శాశ్వత పరిష్కారం చేయవలసిందిగా విజ్ఞప్తి చేయడం తప్పకుండ పరిష్కరిస్తామని కార్పొరేటర్, కమిషనర్ హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా బిఆర్ఎస్ నాయకులు, కాలనీవాసులు పాల్గొన్నారు.